BHARATH SAMACHAR DIGITAL

31, జనవరి 2026, శనివారం భారత్ సమాచార్

దేవనకొండలో సీపీఐ నాయకుల నిరసన



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: దేవనకొండ పాత ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సీపీఐ నేతలు మద్దిలేటి శెట్టి, నరసరావు అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన బోధించిన అహింస, సత్య మార్గంలో పాలకులు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీరాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదల జీవనాధారంగా ఉన్న పాత ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి మార్పులు లేకుండా యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఉపాధి అవకాశాలు తగ్గడం వల్ల గ్రామీణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar